

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

శుక్రవారం 2 జనవరి 2026 పేజీలు 8


# యాదాద్రీశున్ని దర్శించుకున్న మంత్రి పొన్నం

## జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు పోస్టర్ ఆవిష్కరణ



**భువనగిరి ప్రతినిధి,యాదగిరి కొండ, మేజర్ న్యూస్:**
నూతనసంవత్సరం సందర్భంగారాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ యాదగిరి గుట్టలోని శ్రీ యాదగిరి లక్ష్మీ నరసింహస్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలంతా సమ ృద్ధి వర్షాలతో, పాడి పంటలతో సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజాపాలన ప్రభుత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివ ృద్ధి కార్యక్రమాలు ఎలాంటి ఆటం కాలు లేకుండా సజావుగా కొనసాగాలని స్వామివారిని ప్రార్థించినట్లు మంత్రి తెలిపారు. ఈ వివరాలను గురువారం మంత్రి పొన్నం ప్రభాకర్ ట్విట్టర్ వేదికగా తెలిపారు.

**జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు పోస్టర్ ఆవిష్కరణ**

అలాగే యాదగిరిగుట్టలో గురువారం నుంచి ప్రారంభమైన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు-2026 పోస్టర్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, రహదారి ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా 2026 జనవరి నెలంతా రోడ్డు భద్రతను ప్రధాన ఎజెండాగా తీసుకొని పని చేస్తామని వెల్లడించారు. జనవరి 1 నుంచి 31 వరకు 'రోడ్డు భద్రతా మాసోత్సవం' నిర్వహించి,రోడ్డు భద్రతకు సంబంధించి 31 రోజుల సమగ్ర కార్యాచరణ ప్రణాళికను అమలు చేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమం తరావు, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# గతేడాది శాంతిభద్రతలను సమర్థవంతంగా నిర్వహించగలిగాం

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** జిల్లా ప్రజలందరికీ 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ సంవత్సరం జిల్లా ప్రజలు శాంతి, భద్రత, ఆరోగ్యం, సుఖసంతోషాలతో ఉండాలని జిల్లా పోలీస్ శాఖ తరుపున ఆకాంక్షిస్తున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు.గత సంవత్సరం జిల్లా ప్రజల సహకారంతో శాంతి భద్రతలను సమర్థవంతంగా నిర్వహించగలిగామని, నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, మహిళలు,పిల్లల భద్రత, సైబర్ నేరాల నివారణ, మత్తు పదార్థాల నియంత్రణ వంటి అంశాల్లో ప్రజల సహకారం ప్రశంసనీయమని ఎస్పీ పేర్కొన్నారు. 2026 సంవత్సరంలో ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణే పోలీస్ శాఖ ప్రధాన ధ్యేయంగా పనిచేస్తుందని తెలిపారు. నేరాల నివారణకు ముందస్తు చర్యలు, శాంతిభద్రతల పరిరక్షణకు విస్త ృత బందోబస్తు, మహిళలు, వృద్ధులు, చిన్నారులు నిర్భయంగా జీవించే వాతావరణం కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణలు అమలు చేయనున్నట్లు వెల్లడించారు. చట్టాన్ని గౌరవించి పోలీస్ శాఖకు సహకరించాలని, మత్తు పదార్థాలు, అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉంటూ నల్లగొండ జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా రూపొందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో క ృషి చేయాలని పిలుపునిచ్చారు.

# పురపోరు.. కసరత్తు జోరు

- ఓటరు జాబితా తయారీలో అధికారులు
- రాజకీయ పార్టీల్లో హడావుడి షురూ
- ప్రయత్నాలు మొదలుపెట్టిన ఆశావాహులు
- ఫిబ్రవరి లో ఎన్నికలు జరిగే అవకాశం



**సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్:**
మున్సిపాలిటీల్లోమున్సిపోల్స్ సందడి మొదలైంది. జిల్లాలో సూర్యాపేట ,నేరేడుచర్ల , తిరుమలగిరి , కోదాడ, హుజూర్నగర్‌లు మున్సిపాలిటీగా ఉన్నాయి. ఇటీవల పంచాయతీ ఎన్నికలు ముగిశాయి. ప్రభుత్వం మున్సిపాలిటీల్లో ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తుంది. మున్సిపాలిటీకి కేంద్ర ప్రభుత్వం నుంచి వివిధ పథకాల కింద గ్రాంట్లు, ఆర్థిక సంఘం నుంచి వచ్చే నిధులు నిలిచిపోవడంతో ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నారు . రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా మున్సిపాలిటీల ఎన్నికలకు సమయాత్తం అయింది . అధికారులు ఓటర్ జాబితాను సిద్ధం చేస్తున్నారు. పోలింగ్ కేంద్రాల సమాచారం తీసుకుంటున్నారు . ఈనెల 1వతేదీన వార్డులు పోలింగ్ కేంద్రాల వారిగా ముసాయిదా ఓటర్ల జాబితా తయారుచేసి అభ్యంతరాలు ఫిర్యాదుల కోసం నోటీసు బోర్డులో ఉంచనున్నారు. ఈనెల 5న అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయనున్నారు . జిల్లా స్థాయి సమావేశం ఏర్పాటు చేసి 10న పోలింగ్ కేంద్రాల వారిగా ఓటర్ జాబితా రూపొందించనున్నారు.

**ఆశావాహుల్లో సందడి..**

మున్సిపల్ ఓటర్ జాబితా రూపొందిస్తున్న నేపథ్యంలో కచ్చితంగా ఎన్నికలు జరుగుతయాన్న భావనలో కొందరు కౌన్సిలర్ లు గా పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఆశావాహ అభ్యర్థుల్లో సందడి మొదలైంది. (మిగతా వార్త 2వ పేజీలో)

# ఘనంగా గడ్డం శ్యామ్ సుందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** మిర్యాలగూడ నియోజకవర్గం మాడ్గులపలి మండలం తోపుచర్ల గ్రామానికి చెందిన భారత రాష్ట్ర సమితి గ్రామ శాఖ అధ్యక్షుడు గడ్డం శ్యాంసుందర్ రెడ్డి 62వ జన్మదిన వేడుకలను అభిమానులు పార్టీ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందరరేగా గడ్డం శ్యాం సుందర్ రెడ్డి- గడ్డం పద్మజ దంపతులు కలిసి కేక్ కట్ చేయగా అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ సందరరేగా గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ గున్ రెడ్డి.గోపాల్ రెడ్డి మాట్లాడుతూ అందరితో ఆప్యాయతగా కలిసిమెలిసి ఉంటూ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న గ్రామ శాఖ అధ్యక్షుడు గడ్డం శ్యాంసుందర్ రెడ్డి దంపతులు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో కలిసిమెలిసి ఉండి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. గడ్డం శ్యాంసుందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన వారిలో మండల పరిషత్ మాజీ కో ఆప్షన్ సభ్యుడు షేక్ మౌలాలి, డా. ఎరెడ్ల శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరెడ్ల అంజిరెడ్డి నాయకులు షేక్ రహీం బొజ్జ శ్రీనివాస్ నన్నే బోయిన సైదులు యాదవ్ వల్లపుదాసు వెంకన్న, వల్లపుదాసు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీ సర్పంచ్ నన్నేబోయిన పార్వతమ్మ-రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారత రాష్ట్ర సమితి గ్రామశాఖ అధ్యక్షుడు గడ్డం శ్యామ్ సుందర్ రెడ్డి జన్మదిన



వేడుకలను పురస్కరించుకొని శాలువా కప్పి సన్మానించి అనంతరంకేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, భారత రాష్ట్ర సమితి నాయకులు కార్యకర్తలు అభిమానులు వల్లపుదాసు ప్రభాకర్, వేణు, వల్లెపు వీరన్న, వేముల బక్కయ్య, మురుసు సతీష్, గున్ రెడ్డి రమణారెడ్డి, వంటెద్దు సైదిరెడ్డి షేక్ రషీద్ రాచూరి అంజయ్య, మంగ శ్రీనివాస్, బొప్పని శ్రీనివాస్ సైదులు షేక్ ఇమామ్ అలీ, కసిరెడ్డి బిక్షంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వీరసరపు యాదగిరి గౌడ్ సేవలు ఎనలేనివి



**గుండాల, మేజర్ న్యూస్:** గుండాల మండల కేంద్రంలో ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరసరపు యాదగిరి గౌడ్ పుట్టినరోజు సందరరేగా జరిగిన కార్యక్రమానికి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఐలయ్య సోదరుడు బీర్ల శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఈరసరపు యాదగిరి గౌడ్ సేవలు ఆలేరు నియోజకవర్గానికి, ముఖ్యంగా గుండాల మండలానికి అందిస్తున్న సేవలు ఎలా లేని వాని అన్నారు25 సంవత్సరాల లో బీర్ల ఫౌండేషన్ ద్వారా ఎనలేని సేవలందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ధ్యాప కృషా?రెడ్డి హజ్ కమిటీ నాయకులు ఎండి షరుఫుద్దీన్ సిరాజుద్దీన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలూరు రాంరెడ్డి గుండాల గ్రామ సర్పంచ్ దే వన బోయిన ఐలయ్య ఉపసర్పంచ్ ఆవుల ప్రసాద్ రామారం సర్పంచ్ మచ్చ నాగిరెడ్డి మర్పడిగా సర్పంచ్ గూడబ్ కుమార్ గంగాపురం సర్పంచ్ ఖాళీ మంజుల ఆంజనేయులు నూనె గూడెం సర్పంచ్ మధ్య పురం కొండమ్మ పరశురాములు బండ కొత్తపల్లి సర్పంచ్ గద్వాల ఉపేందర్ వస్తా కొండూరు సర్పంచ్ లింగాల అనిల్ కుమార్ కుమ్మాయిపల్లి సర్పంచ్ తాండ్ర నారాయణస్వామి మండల పార్టీ నాయకులు పొడి శెట్టి వెంకన్న భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## శాసనమండలి ప్రాంగణంలో నూతన సంవత్సర వేడుకలు



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** తెలంగాణ శాసన మండలి ప్రాంగణంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, తెలంగాణ శాసన మండలి సెక్రెటరీ డా. నరసింహా చార్యులు , తెలంగాణ శాసన సభ సెక్రెటరీ ఆర్ . తిరుపతి , నల్గొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ , తెలంగాణ శాసన మండలి , శాసన సభ ఉద్యోగులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ " 2026 నూతన సంవత్సరం ప్రజలందరికీ కలిసి రావాలని , అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు. తెలంగాణ శాసన మండలి సెక్రెటరీ , శాసన సభ సెక్రెటరీ లు సమన్వయంతో పని చేస్తూ , చట్టసభలు సమర్ధవంతంగా నడిపించాలని వివరించారు. ఈ నూతన సంవత్సరంలో శాసన మండలి , శాసన సభ ఉద్యోగులు చురుగ్గా పని చేసి మంచి పేరును తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పి .యస్ మోహన్ రెడ్డి , ఓ .యస్ .డి గోవర్ధన్ రెడ్డి, పి.ఆర్.ఓ ఉపేందర్ , సీఎల్పీ సెక్రెటరీ శ్రీకాంత్, శాసన మండలి, శాసన సభ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## 15 ద్విచక్ర వాహనాలు సీజ్

### 5 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు

### నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ నాయక్

నేరేడుచర్ల,మేజర్ న్యూస్:



బుధవారం రాత్రి వెహికల్ చెకింగ్ నిర్వహించి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికే క్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతి భద్రతకు భంగం కలగకుండా వెహికల్ చెకింగ్ నిర్వహించి15 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్టు నేరేడుచర్ల ఎస్సై ఎ. రవీందర్ నాయక్ తెలిపారు. ఐదు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు రిజిస్టర్ చేశామని, సీజ్ చేసిన వాహనాలను గురువారం పరిశీలించి రిలీజ్ చేసినట్టు తెలిపారు. ఈ సంవత్సరం జనవరి ఒకటో నెల నుంచి జనవరి 30 వరకు రోడ్డు భద్రత వారోత్సవాలు ఉన్నందున ప్రజలందరూ రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ రోడ్డు ప్రమాదాల నివారించే క్రమంలో అవగాహన కలిగి ఉండాలని కోరారు. నేరేడుచర్ల ప్రజలందరికీ నేరేడు చర్ల పోలీస్ తరపున ఎస్సై రవీందర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్:** నూతన సంవత్సర సందరరేగా గురువారం కాకతీయుల కాలం నాటి శ్రీ వేణుగోపాల సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా ఐఎన్టీయూసీ జాతీయ కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసనారు. దేవాలయ ఈవో కొండారెడ్డి ఎరగాని నాగన్న ని సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందరరేగా నాగన్న మాట్లాడుతూ మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి కృషితో సీతారామచంద్రస్వామి గట్టు దగ్గర అతి తొందరలో మోడల్ కాలనీ ఆవిరవేంచబడుతుందని. దానికి సంబంధించిన ప్రక్రియ వేగమంతమైందని హుజూర్నగర్ పట్టణంలో ఇల్లు లేని నిరుపేద ఉండరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఐ ఎన్ టీ యూ సి నాయకులు చిట్యాల అమర్ నాథ్ రెడ్డి బెల్లంకొండ గురవయ్య మేళ్లచెరువు ముక్కంటి చలి కంటి జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటికి భూమిపూజ



**నేరడుగొమ్ము,మేజర్ న్యూస్:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సూచన మేరకు ముక్కమల్ల వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో నేరడుగొమ్ము మండల కేంద్రంలో పసునూరి పద్మ యొక్క ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి గురువారం భూమి పూజ చేసిన గ్రామ సర్పంచ్ పులికంటి సుధాకర్,ఉప సర్పంచ్ ఎలిజర్ల శ్రీను. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలలో మరింత ఉపయోగకరమైన ఇందిరమ్మ ఇళ్లు పథకం ద్వారా నిరుపేదలైన వారికి ఎంతో ఉపయోగపడు తుందని అన్నారు. అలాగే మన గ్రామంలో ఉన్న ఇల్లు లేని నిరుపేదలకు ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూస్తామని సర్పంచ్,ఉప సర్పంచ్ అన్నారు. అదే విధంగా గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్సైకి నూతన సంవత్సరం శుభాకాంక్షలు

మునుగోడు,మేజర్ న్యూస్:



నూతన సంవత్సరం శుభ సందరరేగా మండలంలోని కోతులారం గ్రామ సర్పంచ్ జాల జంగయ్య యాదవ్ గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై ఇరుగు రవిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో శాంతి భద్రతలు పరిరక్షించడంలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తోందని, ప్రజల భద్రత కోసం ఎల్లప్పుడూ అప్రమత్తంగా సేవలందిస్తున్న ఎస్సైతో పాటు పోలీస్ సిబ్బందిని అభినందించారు. గ్రామ ప్రజలు ప్రశాంతంగా జీవించేందుకు పోలీస్ శాఖ సహకారం ఎంతోఅవసరమని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాలు సజావుగా సాగేందుకు పోలీస్ శాఖ మద్దతు ఎప్పటికీ అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోతులారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఏపూరి యాదయ్య, మాజీ సర్పంచ్ పందుల పూలమ్మ అంజయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండు చెన్న కృష?య్య, కాంగ్రెస్ యువజన నాయకులు జాల బచ్చి ప్రసాద్, కర్నాటి వెంకటేష్ తది తరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన నిర్వాహకురాలుకు సన్మానం



**నేరేడుచర్ల,మేజర్ న్యూస్:** డిసెంబర్ 28న జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన నిర్వాహకులకు నిర్వహించిన వంటలపోటీల్లో మండలం నుండి పిఎంశ్రీ నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు చందమల్ల మంగమ్మ పాల్గొని ద్వితీయ బహుమతి సాధించిన సందరరేగా మండల విద్యాధికారి పుట్లూరి సత్యనారాయణరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు పాఠశాలలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,విద్యార్థుల సమక్షంలో ఘనంగా సత్కరించారు. ఈ సందరరేగా మండల విద్యాధికారి పి. సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ జిల్లా సాయి వంటల పోటీల్లో పాల్గొని జిల్లా ద్వితీయ బహుమతి సాధించడం మండల విద్యాశాఖకు గర్వకారణమని, సహకరించిన మధ్యాహ్న మండల మధ్యాహ్నభోజన నిర్వాహకులకుఅందరికీ ఈ గౌరవం దక్కుతుందన్నారు. జడ్పీహెచ్ఎస్ మేడారం ప్రధానోపాధ్యాయుడు కె. పరశురాములు, మండల పరిధి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ ఎర్రజాల రాములు 13వ వర్ధంతి



**మర్రిగూడ ,మేజర్ న్యూస్:** కామ్రేడ్ యరజాల రాములు గారి 13వ వర్ధంతి సందరరేగా నిర్వహించిన కార్యక్రమానికి సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి మేతరి యాదయ్య అధ్యక్షత వహించారు. ఈ సందరరేగా అఖిలభారత యువజన సమైక్య నల్గొండ జిల్లా అధ్యక్షులు బూడిద సురేష్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మర్రిగూడ మండల మొట్టమొదటి కార్యదర్శిగా కుదాబక్షపల్లి గ్రామ సర్పంచిగా 25 సంవత్సరాలు ఏకధాటిగా సేవలందించారు. బుజ్జిని నారాయణరావు కామ్రేడ్ ధర్మబిక్షం సహకారంతో మండలంలో అనేకమంది ప్రజలకు సరైన శైలిలో సేవలందిస్తూ ప్రజల మనసును గెలిచిన నాయకునిగా ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారని ఈ సందరరేగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మర్రిగూడ మండల మాజీ కార్యదర్శి కామ్రేడ్ కళ్లెం యాదిరెడ్డి, సీనియర్ నాయకులు ఆకుల రఘుమయ్య, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి చెల్లం పాండురంగారావు, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఇస్కిళ్ళ మహేందర్, గ్రామ శాఖ సహాయ కార్యదర్శి యాట యాదగిరి, మాజీ ఎంపిటిసి సిరగోని బలరాం ,సీనియర్ నాయకులు రాబోతు ముత్తయ్య ,మాల సత్తయ్య, ఎరాజాల మహేందర్, ఎరజాల భాస్కర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ముసాయిదా ఓటర్ జాబితా ప్రజలకు అందుబాటులో ఉంచాం

## మున్సిపల్ కమీషనర్ సిఏచ్.హన్మంత రెడ్డి




**సూర్యాపేట, మేజర్ న్యూస్:** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశంల మేరకు పురపాలక సంఘము సూర్యాపేట పట్టణానికి సంబంధించిన 48 వార్డు ల ముసాయిదా ఓటర్ లిస్ట్ ను ప్రజలకు అందుబాటులో ఉంచామని మున్సిపల్ కమీషనర్ సిఏచ్.హన్మంత రెడ్డి తెలిపారు,ప్రజల సౌకర్యార్థం మున్సిపల్ కార్యాలయం, జిల్లా కలెక్టర్లి కార్యాలయం,యమ్.అర్.ఓ కార్యాలయం, ఎంపి డిఓ కార్యాలయం లో అందుబాటులో ఉంచుట జరిగింది అన్నారు,ప్రజలు ఓటర్ లిస్ట్ లో పేర్లు, చిరునామాల పై అభ్యంతరాలు ఉంటే నేరుగా కార్యాలయ పని వేళ్ళలో లిఖితలి పూర్వకంగా తేదీ.04.01.2026 న మ.గ.3.00 ల వరకు మున్సిపల్ కార్యాలయం లో సమర్పించాలి అన్నారు,మరియు తేదీ. 05.01.2026 న ఉ.గ.11.00 లకు మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల కమిషన్ గుర్తింపు పొందిన జాతీయ,ప్రాంతీయ పార్టీల వారితో సమావేశం ఏర్పాటు చేయుట జరుగునన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ బుచ్చి బాబు, టిపివో సోమయ్య,ఆర్వో కళ్యాణి,బి.ఐ.ప్రశాంత్,ఆర్.ఐలు జాన పాటి నాగయ్య, ఏ.శ్రీను, గౌసుద్దీన్, అజీముద్దీన్, ఎస్.ఎస్.ఆర్.ప్రసాద్తదిపాల్గొన్నారు

## బీమా రంగంలో ప్రతిభ అవార్డులు..!



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ భీమా రంగంలో ప్రతిభ కనబరిచినందుకుగాను ఐతరాజు రమేష్ అంతర్జాతీయ-జాతీయ అవార్డులకు ఎంపికయ్యారు. శివన్నగూడ గ్రామానికి చెందిన రమేష్ బీమా రంగంలో తన ప్రతిభను మరోసారి చాటుకున్నారు. ప్రతి సంవత్సరం బీమా రంగంలో అందిస్తున్న సేవలకు వ్యాపారంలో చూపిన ప్రతిభకు (మిలియన్ డాలర్ రౌండ్ టేబుల్) -యూఎస్ఏ వారు 2025-2026 సంవత్సరానికి ఐతరాజు రమేష్ వరుసగా ఎంపిక చేశారు. ఆయనకు అభినందనలు తెలిపిన వారిలో డివిజనల్ మేనేజర్ సంధ్యారాణి , మేనేజర్ రాతిరామ్, వివేకవర్ధన్ రెడ్డి, అలాగే పలువురు సీనియర్ ఎల్ఐసి అధికారులు పాల్గొని ఐతరాజు రమేష్ ను అభినందనలు తెలిపారు.

## గాదరి కిషోర్‌ను కలిసిన బిఆర్ఎస్ నాయకులు



తిరుమలగిరి, మేజర్ న్యూస్: నల్గొండ జిల్లా కేంద్రంలోని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ను తన నివాసంలో గురువారం తిరుమలగిరి మండలం బిఆర్ఎస్ నాయకులు కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిపి కొమ్మినేని సతీష్, కందుకూరి ప్రవీణ్, త్రిషుల్,ఉదయ్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**తిరుమలగిరి, మేజర్ న్యూస్ :**తుంగతుర్తి నియోజకవర్గం ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఈ కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఆశలు, కొత్త అవకాశాలు కలిగి సుఖసంతోషాలతో, నియోజకవర్గం ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు.నియోజకవర్గం లోని బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

## 30 ద్విచక్ర వాహనాల పట్టుకున్న పోలీసులు



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:**న్యూ ఇయర్ సందరరేగా పట్టణంతో పాటు మండల పరిధిలో బుధవారం రాత్రి 30 ద్విచక్ర వాహనాలను పట్టుకున్నట్లు ఎస్సై మోహన్ బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8 డ్రంక్అండ్ డ్రైవ్ కేసులు, ట్రిపుల్ రైడింగ్,నెంబర్ ప్లేట్ లేని, కాగితాలులేని ద్విచక్ర వాహనాలను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. ఎస్ఐ వెంట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొండల్ రెడ్డి,ఉప్పలయ్యల ఆశయ సాధనకు కృషి చేయాలి..



**నూతనకల్, మేజర్ న్యూస్:** కామ్రేడ్ పెద్దింటి కొండల్ రెడ్డి,తొట్ల ఉప్పలయ్య ల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సర్పంచ్ అంజపల్లి నరసమ్మ లక్ష్మయ్య అన్నారు.గురువారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో కొండల్ రెడ్డి ఉప్పలయ్య ల 12వ వర్ధంతి సందరరేగా వారి చిత్రపటాలకు పూలమాలను వేసి శ్రద్ధాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ కొండల్ రెడ్డి,ఉప్పలయ్య లు చూపిన పోరాట పటిమను,చేసిన సేవలను ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, నాయకులు బొజ్జ శ్రీను,సామ వెంకట్ రెడ్డి,అంజపల్లి లక్ష్మయ్య, సురేందర్ రెడ్డి,తొట్ల అచ్చయ్య, బత్తుల తిరుమలేశు,బొజ్జ విజయ్ కుమార్,పోయినపాక శ్రీను,బద్దం ఇంద్రసేనారెడ్డి,కూసు రామచంద్రు, ఎల్లావుల నరేష్,బాణాల విజయ రెడ్డి,తోట్ల హరీష్,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిక్కు నాయక్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు



**నూతనకల్, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని బక్క హేమ్లా తండా కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోతు బిక్కు నాయక్ అనా రోగ్యంతో గురువారం మృతి చెం దారు.వారి పార్థివ దేహానికి సర్పంచ్ గుగు లోత్ కృష్ణ నాయక్ పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ గుగులోత్ బిక్కు నాయక్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సురేందర్ నాయక్, తుంగతుర్తి నియోజకవర్గం టి పి సి సి సోషల్ మీడియా కోఆర్డినేటర్ మూడ్ మోహన్ నాయక్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## సుంకరి జనార్ధన్‌నుకలిసిన సతీష్ గౌడ్



**తిరుమలగిరి, మేజర్ న్యూస్** :నూతన సంవత్సరం సందర్భంగా తిరుమలగిరి మండల కేంద్రంలోని సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి జనార్ధన్ను తన నివాసంలో వెలిశాల కాంగ్రెస్ పార్టీనాయకులు కుంభం సతీష్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## మాజీమంత్రిని కలిసిన మాజీ ఎమ్మెల్యే



దేవరకొండ మేజర్ న్యూస్: మాజీ మంత్రి ,సూర్యాపేట శాసన సభ్యులు గుంతకండ్ల జగదీష్ రెడ్డి ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బిఆంఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీశాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ . ఆయన వెంట బిఆర్ ఎస్ పార్టీ దేవరకొండ మండల అధ్యక్షులు టివిఎన్ రెడ్డి ఉన్నారు.

# గ్రామ ప్రజల ఆరోగ్యానికి ప్రత్యేక చర్యలు

**మర్రిగూడ, మేజర్ న్యూస్:** యరగండ్లపల్లి గ్రామ ప్రజల ఆరోగ్యానికై సర్పంచ్ సంతోష్ యాదవ్ ఉచిత మెగా వైద్య శిబిరానికి శ్రీకారం చుట్టారు. గురువారం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో మాల్ లైఫ్ స్టార్ హాస్పిటల్స్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన నిర్వహించారు. మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్ ముఖ్యఅతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంతోష్ యాదవ్ మాట్లాడుతూ విడతల వారీగా గ్రామ ప్రజల ఆరోగ్యానికి ప్రత్యేక ప్రణాళికలు చేపడుతున్నట్లు వెల్లడించారు. పుట్టిన ఊరుకు సేవ చేసుకునే అవకాశం కల్పించిన ప్రజలం దరికీ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారని స్పష్టం చేశారు. అందులో భాగంగానే ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని పేర్కొన్నారు. గ్రామస్తుల సూచనలు, ఆలోచనలకు అనుగుణంగా పాలకవర్గ సహకారంతో ముందుకు వెళతానని అన్నారు. వైద్యుల సూచన



మేరకు మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటారని అన్నారు. కార్యక్రమంలో లైవ్ స్టార్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ పోలేపల్లి వినోద్ కుమార్, వార్డు సభ్యులు, యూత్ నాయకులు,పాల్గొన్నారు.

## బీఎస్పీ నియోజకవర్గ ఇంచార్జ్ గా బొట్ట శివన్న



**మునుగోడు,మేజర్ న్యూస్:** ఎస్సీ, ఎస్టీ, బీసీ, అగ్రకుల పేదల గొంతుకగా నిరంతరం బహుజనుల రాజ్యాధికార కోసం పనిచేస్తున్న బొట్ట శివన్న బిఎస్పి మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జిగా నియమిస్తూ బుధవారం రాత్రి నల్లగొండ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు రావులపాటి రవిశంకర్ నియా మక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బొట్ట శివన్న మాట్లాడుతూ 70 ఏళ్ల స్వతంత్రంలో మునుగోడు నియోజక వర్గం లో ఒక్క ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఒక్కసారి కూడా ఎమ్మెల్యే కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.మునుగోడు ప్రాంతంలో మునుగోడు బహుజనులు ఎమ్మెల్యే చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు.తన నియామకానికి సహకరించిన జాతీయ అధ్యక్షురాలు మాయావతికి,రాష్ట్ర కోఆర్డినేటర్ చంద్రశేఖర్ ముదిరాజ్ కి, రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్ కి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంచాల శ్రీకాంత్ కి ,రాష్ట్ర నాయకులు బోడ్డు కిరణ్ కి, కత్తుల కాన్సిరాంకి,జిల్లా అధ్యక్షులు రావులపాటి రవిశంకర్ కి, సీనియర్ నాయకులు అన్యపాక యాదగిరికి, జిల్లా నాయకులకు, నియోజకవర్గ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**మునుగోడు,మేజర్ న్యూస్:** ఉచిత కంటి వైద్య శిబిరాన్ని స ద్వి ని యో గ ం చేసుకోవాలని అని యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి మునుగోడు ప్రజలకు తెలిపా రు. గురువారం మండల విలేకర్లతో మాట్లాడుతూఈ నెల 4న ఆదివారం కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మునుగోడు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు మరో మారు ఉచిత కంటి వైద్య శిబిరంను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.మునుగోడులోని ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఉంటుందన్నారు.50 సంవత్సరాల వయసు పైబడిన వారు విధిగా ఆధార్ కార్డుతో పాటు,ఫోన్ నెంబర్, వాడుతున్న మందుల చిట్టిని కూడా వెంట తీసుకురాగలరనీ తెలిపారు. కంటి శుక్లాల ఆపరేషన్ అవసరం ఉన్న వారిని వెంటనే హైదరాబాద్ తీసుకెళ్లి ఆపరేషన్ చేయించి తీసుకొస్తారు అని పేర్కొన్నారు.

## మానవత్వం చాటిన గాయపాక భాస్కర్



**బీబీనగర్,మేజర్,న్యూస్:** మండలంలోని వెంకిర్యాల గ్రామానికి చెందిన గాయపాక భాస్కర్ తన తండ్రి గాయపాక లక్ష్మయ్య జ్ఞాపకార్థం ప్రజాసేవే తన జీవిత లక్ష్యంగా ఎంచుకొని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి శ్రేయస్సు కోరుతూ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ప్రతినెల పింఛన్ తీసుకొనుటకు వ ృద్ధులు, అంగవైకల్యంతో ఉన్నవారు ఇబ్బంది పడుతున్నారని గ్రహించి తన సొంత ఆటో ద్వారా ఉచితంగా పింఛన్ వద్దకు తీసుకెళ్లి తిరిగి వారి ఇంటి వద్ద దింపి మానవత్వం చాటుకుంటున్నారు గాయపాక భాస్కర్. భాస్కర్ చేసే సేవా కార్యక్రమాలకు గ్రామంలో చిన్న నుండి పెద్ద వరకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.ఈ సందర్భంగా గాయపాక భాస్కర్ మాట్లాడుతూ అమ్మ జన్మనిస్తే ఆ జన్మకు నాన్న రూపం ఇస్తాడని అందుకు ప్రత్యక్ష దైవాలు తల్లిదండ్రులని తల్లిదండ్రులను గౌరవించడం మన సాంప్రదాయమని అన్నారు.తన తండ్రి జ్ఞాపకార్థం అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నానని ముందు ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని ఆయన అన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు..



**నూతనకల్, మేజర్ న్యూస్:** మండల కేంద్రంతో పాటు మండల పరిధి లోని ఆయా గ్రామాలలోని ప్రజలు,ప్రజాప్రతినిధులు, సర్పంచులు,వార్డు సభ్యులు గురువారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేకులను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రత్యేకించి మండల పరిధిలోని తాళ్ళ సింగారం సర్పంచ్ జటంగి నాగలక్ష్మి గణేష్ యాదవ్ తమ పార్టీ రంగులో కేకును తయారు చేయించి కట్ చేసి తమ గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగారు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని అందరూ అభివ ృద్ధి పదంలో ముందుకు వెళ్లేలా ఆ భగవంతుడు ఆయురారోగ్యాలను అష్టైశ్వర్యాలను ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు వారు తెలిపారు.ఈ వేడుకలలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, సర్పంచులు,వార్డు సభ్యులు, యువజన సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు తివాచీల బహుకరణ



**మునుగోడు,మేజర్ న్యూస్:** మండలంలోని కొంపల్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వెదిరే పూలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం గ్రామానికి చెందిన వెదిరె పూలమ్మ ఫౌండేషన్ సంస్థ వైస్ ఛైర్మన్ మరియు గ్రామ ఉప సర్పంచ్ వెదిరే విజేందర్ రెడ్డి నూతన సంవత్సరం సందర్భంగా తివాచీలను బహుకరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జీడీమడ్ల నిర్మల దశరథ మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పూలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తివాచీలు పంపిణీ చేయడం హర్షణీయమన్నారు.విద్యార్థుల విద్యాభ్యాసానికి ఉపయోగపడేలా చేపట్టిన సేవా కార్యక్రమానికి పదవ తరగతి విద్యార్థులు చక్కని జ్ఞాపికను వెదిరె విజేందర్ రెడ్డికి అందజేస్తూ హ ృదయపూర్వక అభినందనలు తెలిపారు. విద్యకు ప్రాధాన్యతనిచ్చే ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని పెంపొందించడంతో పాటు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని గ్రామస్తులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వెదిరే పూలమ్మ ఫౌండేషన్ వైస్ ఛైర్మన్,ఉప సర్పంచ్ వెదిరే విజేందర్ రెడ్డి,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మొగుదాల శ్యామల ప్రధానోపాధ్యాయులు వెంకటనారాయణ,ఉపాధ్యాయులు గేర నరసింహ వ్యాయామ ఉపాధ్యాయులు కున్రెడ్డి సుధాకర్ రెడ్డి,గ్రామస్తులు సంకు శంకర్,జీడిమడ్ల దశరథ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వాటర్ ఫిల్టర్ ఏర్పాటు



**మునుగోడు,మేజర్ న్యూస్:**మండలంలోని చల్మెడ గ్రామ పరిధిలోని బొత్తలగూడెంలో మాజీ సర్పంచ్ వేమిరెడ్డి లక్ష్మారెడ్డి జ్ఞాపకార్థంగా ఆయన కుమారులు వేమిరెడ్డి నరేందర్ రెడ్డి, వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, వేమిరెడ్డి అరవింద రెడ్డి నూతన సంవత్సరం శుభ సందర్భంగా గురువారం గ్రామ ప్రజలకు శుద్ధి చేసిన తాగునీరు అందించేందుకు వాటర్ ఫిల్టర్ను ఏర్పాటు చేసి అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ లక్ష్మారెడ్డి సేవలను స్మరించుకున్నారు.అనంతరం కుమారులు మాట్లాడుతూ గ్రామానికి శాశ్వతంగా ఉపయోగపడే విధంగా మంచి నీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో గ్రామ ప్రజలకు స్వఛమైన నీరు అందుబాటులోకి తెచ్చామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ ఉప్పర బోయిన నరసింహ, చల్మెడ గ్రామ సర్పంచ్ బండమీది యాదయ్య, ఉపసర్పంచ్ అవిశెట్టి మల్లేష్, కొంక శంకర్, కొంక రాజు, వార్డు సభ్యులు శ్రీకాంత్, మౌనిక, గాదపాక యాదయ్య, ప్రభాకర్ నాయక్ తదితర నాయకులు, పాల్గొన్నారు.

## స్పీకర్ ,మంత్రులను కలిసిన గండు బస్వయ్య యాదవ్




**బీబీనగర్ మేజర్,న్యూస్:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,పొన్నం ప్రభాకర్లకు శ్రీక ృష? యాదవ సంఘం మండల అధ్యక్షుడు గండు బస్వయ్య యాదవ్ గురువారం వారి వారి నివాసాలలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# జనయేత్రీ ఫౌండేషన్ పంచమ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలి

**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** జనహితమే తన అభిమతంగా భావించి ఉభయ రాష్ట్రాలతో పాటు అనేక ప్రాంతాలలో సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్న జనయేత్రీ ఫౌండేషన్ ఐదవ వార్షికోత్స వాన్ని జనవరి 25 న మిర్యాలగూడ పట్టణం రామచంద్ర గూడెంలోని ఎస్వి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తునట్లు జనయత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ డా మునీర్ అహ్మద్ షరీఫ్ తెలిపారు. గురువారం స్థానికంగా ఆయన మీడియాతో మాట్లాడుతూఈ పంచమ వార్షిక ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిధు లుగా ప్రపంచ ప్రఖ్యాత బ్లడ్ డోనర్ డాక్టర్ సంపత్ కుమార్ , సినీ ప్రముఖులు బిగ్ బాస్ ఆర్టిస్ట్ సుమన్ శెట్టి , వన్స్ మోర్‌వాసు, సోషల్ వర్కర్ నిహారిక , రాష్ట్రపతి అవార్డు గ్రహీత సాజిదా ఖాన్, తోపాటు మరికొందరు విశిష్ట అతిథులు, ఉపాధ్యాయులు వైద్యులు, పోలీస్ శాఖ మిత్రులు జనయేత్రీ ఫౌండేషన్ తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల లోని కుటుంబ సభ్యులు సామాజిక సేవకులు పాల్గొంటారన్నారు.జనయేత్రీ ఫౌండేషన్ ప్రారంభించి 4 ఏళ్లు పూర్తి కావడం జరిగిందని ఫౌండేషన్ ప్రారంభంలో జిల్లా నుంచి ప్రారంభమైన సామాజిక సేవా కార్యక్రమాలు ఏడాది లోనే తెలంగాణ, రాష్ట్రంలోని పలు జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు జిల్లాలకు విస్తరించి జనయేత్రి ఫౌండేషన్ అనేక సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యం లో కరోనా కష్ట కాలంలో ప్రజలు బయటికి రావడానికే భయపడుతున్న సమయంలొ జనయేత్రి సభ్యులు ప్రతి గడపకు వెళ్లి మాస్కులు , సానిటైజర్స్ , పండ్ల రసాలు,పాలు, పండ్లు, గుడ్లు పంపిణీ చేయటం తోపాటు కరోనాతో చనిపోయి న నిస్సహాయులకు దహన సంస్కారాలుచేయడం జరిగిందని,కరోనా కష్టకాలంలో మున్సిపల్ కార్మికులకు శానిటైజర్లు మాస్కులు అందించడం తో పాటు పారిశుద్ధ కార్మికులతో కలిసి మన జనయేత్రి వాలంటీర్స్ స్మశాన వాటికలు క్లీనింగ్ చేయడం జరిగిందన్నారు. వృద్ధాశ్రమాలు,అనాధాశ్రమాలలో అన్నదానం పండ్ల పంపిణీ. వేసవికాలంలోబాటసారులకు, యాచకులకు ఉచితంగా మజ్జిగ ,ఎనర్జీ డ్రింక్ ల పంపిణీ తోపాటువికలాంగులకు ,వృద్ధులకు ఉచితంగా మందుల పంపిణీ చేసి వైద్యం చేయడం జరిగిందన్నారు. ఎంతోమంది నిరుపేద కుటుంబాలకు, నిస్సహాయులకు నిత్యవసర సరుకులు కూరగాయలు అందజేయడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలలో పేద విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు పెన్సిల్లు నోట్ బుక్స్, స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేయడం జరిగింద న్నారు. మతిస్థిమితం లేని వ్యక్తులను చేరదీసి వారిని ఆశ్రమాలలో చేర్పించి కావలసిన సదుపాయాలను ఏర్పాటు చేయడంతో పాటు ఫౌండేషన్ ఆధ్వర్యంలోరక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం రక్తం ఎక్కడ అవసరమని తెలిసినా వెంటనే స్పందించి జనయేత్రీ తరపున రక్తదాతలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వివాహాది శుభకార్యాలలో మిగిలిపోయినటువంటి ఆహారాలను సేకరించి నిరుపేద కుటుంబాలకు అభాగ్యులకు అందించడం,రంజాన్ పండుగ సందర్భంగా నిరుపేద ముస్లిం సోదరులకు రంజాన్ తోఫాలను అందజేయడం, దసరా సమయంలో జమ్మి చెట్టు దర్శనానికి వచ్చే భక్తులకు మంచినీరు మజ్జిగ పంపిణీ. నిరుపేద క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ పర్వదిన సందర్భంగా సరుకుల పంపిణి , కేకుల పంపిణీ కార్తీక మాస సమయంలో స్వామి మాలలు ధరించిన భక్తులకు బిక్ష ఏర్పాటు చేయటం, చలికాలంలో రోడ్లపై నివసించే నిరాశ్రయులకు వృద్ధులకు దుప్పట్ల పంపిణి, గురునానక్ జయంతి సందర్భంగా నిరుపేద సిక్కు సోదరులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. మతిస్థిమితం లేని యువతి, యువకులకు వైద్యం చేయించి నిత్యవసర సరుకులు, మెడిసిన్ అందజేయడం తోపాటు మహనీయుల జయంతి వర్ధంతి కార్యక్రమాలను నిర్వహిస్తూ వారిని స్మరించుకుంటూ భావితరాలకు వారి విలువను తెలియజేస్తూ పేదలకు నిస్సహాయులకు , వృద్ధులకు పండ్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతీ నెల ఐఎంఏ వైద్యుల సహకారంతో ఉచిత వైద్య శిబిరాలు, మందులు పంపిణీ చేయడంతో పాటు నిరుపేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ, పదవ తరగతి పరీక్ష సమయంలో విద్యార్థులకు పరీక్ష సెంటర్ల లో మజ్జిగ పంపిణీ, చేయడం, నిరుపేద ఆడపిల్లల వివాహాది శుభకార్యాలకు నిత్యావసర సరుకులు అందచేయడం, నిరుపేద కుటుంబీకులకు దహన సంస్కారాలకు కావలసిన ఖర్చు అందజేయడం జరిగింది. జనయేత్రి ఫౌండేషన్ తరుపున ముందు ముందు రాబోయే రోజుల్లో ఇలాంటి సేవలు ఎంతో మంది నిరాగ్యలకు నిరాశ్రయులకు ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని గుర్తించి అనేక సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. కులమతాలకతీతంగా,పార్టీలకు అతీతంగా విద్య, వైద్యమే ధ్యేయంగా సామాజిక స్పూర్తి కలిగి ఉన్న ప్రతి ఒక్కరి సహాయ సహకారాలతో జనయేత్రి ఫౌండేషన్ ముందుకు సాగుతుందని ఈ పంచమ ఆత్మీయ సమ్మేళనానికి తెలుగు రాష్ట్రాలతో పాటు వివిధ జిల్లాల ఫౌండేషన్ కుటుంబ సభ్యులు, సేవా తత్పరులు, సామాజిక సేవకు లు, వైద్యులు,అనుభవ వైద్యులు, మీడియా మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ కోరారు.




# పెనుయేలు సంస్థ సేవలు అభినందనీయం
## -సర్పంచ్ నల్లపాటి ప్రమీల



**మునగాల, మేజర్ న్యూస్ :**మండల కేంద్రంలో అతిపెద్ద క్రైస్తవ సంస్థగా పేరుపొందిన పెనుయేలు వర్షిప్ సెంటర్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు బిషప్ డాక్టర్ జె. సుదర్శనం చేస్తున్న సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని మునగాల గ్రామ సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన పెనుయేలు కుటుంబ నూతన సంవత్సర వేడుకకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నూతన సంవత్సరంలో క్రైస్తవులు అందరూ సంతోషంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆత్మీయంగా కూడా ఎదగాల్సిన అవసరం ఉందని ఆమె సూచించారు. సూర్యాపేట జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ మీడియా కన్వీనర్ జె జె సామ్యూల్ సన్ క్రైస్తవుల కొరకు అడిగిన సమస్యలను ఆమె తీర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మండల కేంద్రంలో క్రైస్తవ భవన్ నిర్మాణానికి, క్రైస్తవుల స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణానికి, రానున్న ఎలక్షన్స్ లో మండలంలోని క్రైస్తవులకు కో ఆప్షన్ పదవిని నియమించేందుకు కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెనుయేలు సంస్థ అధ్యక్షులు జె జె శామ్యూల్ సన్, జె. ప్రవీణ్, ఎం రాజేష్, జి ప్రభాకర్, లూకా, సుధాకర్, ఉదయ్, డాక్టర్ యశ్రోన్, సుదర్శన్, ఎలీషా, సమూ యేలు, సంఘపెద్దలు, సంఘ నాయకులు, దాదాపు 2000 మందికి పైగా క్రైస్తవులకు అన్నదానం నిర్వహించారు.

# నూతన సంవత్సర వేడుకలు



**మునగాల,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కలకోవగ్రామంలోనూతన సంవత్సర సందర్భంగా గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక బొడ్రాయి సెంటర్ నందు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసినారు, వ్యాపారస్తులకు, విద్యార్థులకు,యువకులకు, మహిళలకు, మేధావులకు,కలకోవ గ్రామ ప్రాంత ప్రజలకు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఇందులో భాగంగా స్థానిక స్థానిక బొడ్రాయి సెంటర్ వద్ద కేక్ కట్ చేసి అనంతరం కాంగ్రెస్ పార్టీ మండలనాయకులు కొంపెల్లి వీరబాబు గౌడ్, గన్న నరసింహారావు, ఉపసర్పంచ్ అమరగాని వీరభద్రం గౌడ్, ఆధ్వర్యంలో స్థానిక బొడ్రాయి సెంటర్ వద్ద కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ, జిల్లామంత్రి నీటిపారుదల పౌరసరఫరాలశాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, సహకారంతోప్రభుత్వం నుండి అనేక నిధులు తీసుకొచ్చి ఈ ప్రాంతాన్ని సుందరంగా తీర్చిదిద్దుదామని, అంతేకాకుండా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని కలకోవ ప్రాంత ప్రజల ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆ భగవంతుని కృపతో అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని చెప్పడం జరిగింది. ఈకార్యక్రమంలో మాజీసర్పంచ్ మండవ సత్యనారాయణ, వార్డు మెంబర్స్ అమరగాని వీరబాబు, పాతకోట్ల రమణ సోమయ్య, బొడ్డుపల్లి సావిత్రమ్మ శ్రీనివాస్, సిద్దుల వీరయ్య సిద్దుల వీరయ్య,పనస లింగయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొంగరి అప్పారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పనస పెద్ద శ్రీను, పనస శ్రీను, కుడుముల వీరయ్య, దొంతగాని రవిబాబు,జూకూరి ప్రవీణ్, కడారి అమరయ్య, పల్లె శ్రీరాములు, సురభి రామచంద్రయ్య,సిద్దుల నాగేశ్వరరావు,గద్దల వీరబాబు కమలమ్మ,తొండల ఉప్పలయ్య, కొంపెల్లి లక్ష్మణ్,పాతకోట్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు





## నూతన సంవత్సర సందర్భంగా కిటకిటలాడిన దేవాలయాలు.

**కోదాడ,మేజర్ న్యూస్‌:** కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా గురువారం 2026 నూతన సంవత్సర వేడుకలను ప్రజలు పెద్ద చిన్న తేడా లేకుండా ఘనంగా జరుపుకున్నారు. 2025 కు వీడ్కోలు పలుకుతూ 2026 కు స్వాగతం పలుకుతూ, 2026 నూతన సంవత్సరం ప్రారంభమైన క్షణం నుండి ప్రజలు వీధుల్లోకి వచ్చి కేరింతలు కొడుతూ కేకులు కట్ చేసి స్వీట్లు పంచుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రతి వీధిలోను వేడుకలు జరుపుకోవడం విశేషం. నూతన సంవత్సరం తో పాటు గురువారం కావడంతో దేవాలయాలని కిటకిటలాడే ముఖ్యంగా సాయి దేవాలయాలలో భక్తులు పోటీత్తారు. కోదాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టులో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి కె సురేష్ నూతన సంవత్సర కేక్ కట్ చేసి న్యాయవాదులకు శుభాకాంక్షలు తెలిపారు.ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం చేసిన పొరపాట్లను సరిచేసుకొని ఈ నూతన సంవత్సరం లో,భవిష్యత్ లో ఉన్నతస్థాయి కి చేరుకునేలా పని చేసుకోవాలని కోరారు.జూనియర్ సివిల్ జడ్జి ఉమర్ మాట్లాడుతూ న్యాయవాద వృత్తి కత్తిమీద సాములాంటిదని,నిరంతరం అధ్యయనం చేస్తూ,కక్షిదారుల పక్షాన నిలబడి పోరాటం చేసే పనిలో ముందుండాలని కోరారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం అందరికి మంచి జరగాలన్నారు.ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ సత్యనారాయణ, బార్ అసోసియేషన్ కార్యదర్శి రామిశెట్టి రామకృష?, ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య,సీనియర్ కమిటీ మెంబెర్స్ నాగుబండి కృష?మూర్తి,యడ్లపల్లి వెంకటేశ్వరరావు,కోడూరు వెంకటేశ్వరరావు,కరీం,సామానవీన్,సెగ్గెం.వెంకటాచలం, కానుగు మురళి,సీనియర్ న్యాయవాదులు మేకల వెంకట్రావు, దేవబత్తిని నాగార్జునరావు,పాలేటి నాగేశ్వరరావు, తమ్మినేని హనుమంతరావు, రంజాన్ పాషా,సాధు శరత్ బాబు,శ్రీనివాసుల శ్రీనివాస్, చింతకుంట్ల రామిరెడ్డి,గట్ల నర్సింహారావు, కె.ఎల్.ఎన్. ప్రసాద్,వి.రంగారావు తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా బిజెపి నాయకురాలు నూనె సులోచన నివాసంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కలగాల వెంకటరామయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబటి కర్ర శ్రీనివాస్, నూనె శశిధర్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## జిల్లా అధికారులకు శుభాకాంక్షలు తెలిపిన వంగవీటి



**కోదాడ, మేజర్ న్యూస్‌:** జిల్లాగ్రంథాలయ చైర్మన్ వంగవీటిరామారావు కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్లను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# అన్ని వర్గాలప్రజలకు రెడ్డి సంక్షేమ సంఘం సహాయ సహకారాలు అందించాలి

**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** రెడ్డి సంక్షేమ సంఘం సమాజం లోని అన్ని వర్గాల వారికి సహాయ సహకారాలు అందించి ఆదుకోవాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని రెడ్డి సంక్షేమ సంఘం భవనంలో నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించిమాట్లాడుతూ. మిర్యాల గూడ పట్టణంలో రెడ్డి సంక్షేమ సంఘం భవన నిర్మాణం చేయడం అభినంద నీయమన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా మిర్యాలగూడలో భవన నిర్మాణం చేపట్టటం ఆనందంగా ఉన్నదని తెలిపారు. ఈభవనంలో అన్ని వర్గాల వారికి స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణ శిబిరాలను చేపట్టాలని సూచించారు. ముఖ్యం గా రైతులకు ఆధునిక వ్యవసాయం పైన శిక్షణ ఇవ్వాలని, మహిళలకు స్వయం ఉపాధి పైన శిక్షణ ఇచ్చి చేయూత ఇవ్వాలని సూచించారు. సంక్షేమ సంఘం భవనం పూర్తి చేసేందుకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాసరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు శాగా జలంధర్ రెడ్డి,నామిరెడ్డి యాదగిరిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు దేశిడిశేఖర్ రెడ్డి,



రుణాల్ రెడ్డి ముదిరెడ్డి నర్సిరెడ్డి, మన్నెం లింగారెడ్డి, సంక్షేమ సంఘం అధ్యక్షులు అనుముల మధుసూదన్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు కంచర్ల అనంతరెడ్డి, నాయకులు పాప చెన్నారెడ్డి, మన్నెం బుచ్చిరెడ్డి, నామిరెడ్డి నరేందర్ రెడ్డి, నరసింహారెడ్డి,విజయేందర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, వెంకట్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, తదితరులున్నారు.

# మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిలకు శుభాకాంక్షలు తెలిపిన కోదాడ డివిజన్ పోలీసులు

కోదాడ, మేజర్ న్యూస్ః





రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లను కోదాడ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సర్కిల్ సిఐలు గురువారం హైదరాబాదులో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# చింత అనిల్ కుమార్ ప్రమాణ స్వీకారం



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జువ్విగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ గా చింత అనిల్ మరియు పాలకవర్గ ప్రమాణస్వీకారం మహోత్సవానికి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పాల్గొని పాలకవర్గ సభ్యులను శాలువాలతో సత్కరించి, కొత్త సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఊశయ్య గౌడ్, సట్టు సత్తయ్య, చిన్న తుమ్మల గూడెం సర్పంచ్ మహేష్, చెరువుగట్టు సర్పంచ్ నేతకాని కృష్ణయ్య పాల్గొన్నారు.

# వృద్ధులకు పండ్ల పంపిణీ



**ఆత్మకూర్ (ఎం), మేజర్ న్యూస్ :** నూతన సంవత్సర సందర్భంగా ఆత్మకూర్ 12వ వార్డు మెంబర్ కూరెళ్ల అనిల్ భువనగిరి మండలం కుమ్మరిగూడెం లో జె.ఎం. జె. వృద్ధాశ్రమంలో బాబి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాబిఫౌండేషన్ చైర్మన్ కూరెళ్ళ అనిత మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు వృద్ధులకు బాబీ ఫౌండేషన్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కోఆర్డినేటర్ ఉగ్గే నరేష్ గట్టు శేఖర్ విద్యాసాగర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసిన జిల్లా కలెక్టర్

భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని గురువారం నూతన సంవత్సరం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ వి హనుమంతరావు సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు అదే విధంగా డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క ను తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామకృష? రావును కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# దేవాలయానికి బోర్ నిర్మాణం



**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:** గుర్రంపోడ్ మండలంలోని బుద్దారెడ్డి గూడెం గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ సింగం బాలకృష్ణబుద్దారెడ్డిగూడెంలో నూతనం గా నిర్మించబోయే ఆంజనేయస్వామి దేవాలయ నిర్మాణం కోసం గురువారం దేవాలయ నిర్మాణ స్థలంలో వేసిన మంచినీటి బోరుకు పంపుసెట్ ను బిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాలకృష్ణ మాట్లాడుతూ.. గ్రామస్తులు అందరి సహకారంతో త్వరలో ఆంజనేయస్వామి దేవాలయ నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొమ్ము శ్రీనివాస్ యాదవ్,గ్రామ పెద్దలు జల్ల సైదులు,బొల్లం శ్రీను, శంకర్,నాగరాజు,నరేష్, పిచ్చయ్య,నరసింహ,సైదులు తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

గుర్రంపోడ్, మేజర్ న్యూస్:



గుర్రంపోడ్ మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన వేముల కొండలు ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందారు. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న కొండలు మరణంతో ఆ కుటుంబం ఒక్కసారిగా ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయింది. తండ్రిని కోల్పోయిన ఆ చిన్న పిల్లల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న కొండలు మిత్ర బృందం "మేమున్నా మంటూ" ముందుకు వచ్చారు. మిత్రుడు కొండలు జ్ఞాపకార్థం, పిల్లల చదువులకు, కుటుంబ అవసరాలకు అండగా నిలవాలని మిత్రులు నిర్ణయించుకున్నారు. జెల్ల యాదగిరి, మంటిపల్లి బాలాజి, జెల్ల గోవర్ధన్, మంటిపల్లి శివ, ఎరుకల సతీష్, మంటిపల్లి రాకేశ్ తదితరులు రూ. 8,000 నగదును సేకరించారు. బాధిత కుటుంబాన్ని స్వయంగా పరామర్శించిన మిత్ర బృందం, సేకరించిన నగదును కొండలు కుటుంబ సభ్యులకు అందజేశారు. భవిష్యత్తులో కూడా ఏ అవసరం వచ్చినా అండగా ఉంటామని ఆ కుటుంబానికి భరోసా నిచ్చారు. నేటి సమాజంలో స్వార్థం పెరిగిపోతున్న తరుణంలో, తోటి మిత్రుడి కుటుం బం కోసం తపించి, తమ వంతు సహాయం చేసిన ఈ యువకుల చొరవను వెంకటాపురం గ్రామస్తులు మరియు స్థానిక నాయకులు కొనియాడారు. తోటి వారికి సహాయం చేయడంలో వెంకటాపురం యువత ఆదర్శంగా నిలిచిందని పలువురు ప్రశంసించారు.

# ఎంఎల్సీ శంకర్ నాయక్ కు ఘన సన్మానం




**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్ గా నియామకమైన శాసన మండలి సభ్యులు,మాజీ డీసీసీ అధ్యక్షుడు కేతవత్ శంకర్ నాయక్ ను బంజారా ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో గురువారం మిర్యాలగూడ లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్, ఎంఎల్సి శంకర్ నాయక్ మాట్లాడుతూ గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని. చెప్పారు. గిరిజన తెగలోని అన్ని వర్గాల ప్రజల సమస్యలను తెలుసుకొని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకవెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యం బంజారా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను శాసన మండలిలో చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి చొరవ తీసుకుంటానని హామీనిచ్చారు. అనంతరం 2026 సంవత్సరం కేక్ ను కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి సైదా నాయక్,లక్ష్మణ్ నాయక్,రవి నాయక్,వెంకన్న నాయక్ ,మాజీ మండల విద్యాధికారి బాలాజీ నాయక్,ప్రధానోపాధ్యాయులు ధర్మ నాయక్,గోపి నాయక్,బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్,మక్లా నాయక్,నెహ్రూ నాయక్,శ్రీనివాస్ రావు నయ,కష్ణకాంత్,సైదులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలను తప్పక పాటించాలి



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః** ఈ నెలలో జరిగే జాతీయ రహదారి భద్రత మహోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు గురువారం యాదగిరిగుట్టలో జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాల సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధించిన పోస్టర్ ను రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జిల్లా కలెక్టర్ మీ హనుమంతరావు ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించడానికి నిబంధన విషయంలో ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తున్నామని కొత్త వాహనాలు రిజిస్ట్రేషన్ చేసుకునే వారికి డ్రైవింగ్ లైసెన్స్ పొందిన ప్రతి వారికి రోడ్డు భద్రత నిబంధనలు తెలియజేస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ట్రాన్స్పోర్టర్ కమిషనర్ వాణి భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృషా?రెడ్డి ఆర్టిఏ నరసింహ జిల్లా రవాణా శాఖ అధికారి సాయి కృష? సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.